ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

శుక్రవారం 30-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 234 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

## యాదాద్రిలో బరితెగించిన అవినీతి..

## లక్ష్మీనరసింహుడి సొత్తుకే కేటుగాళ్ల కన్నం!

- పవిత్ర క్షేత్రంలో వీడని అవినీతి నీడ!
- యాదాద్రిలో రూ. 10 లక్షల విలువైన బంగారు, వెండి డాలర్లు అదృశ్యం
- ఈఓ పర్యవేక్షణలోని శాఖలోనే చోరీ జరగడం అధికారుల వైఫల్యం
- ఏడాది క్రితమే మాయమైనా, ఆడిట్ వరకు విషయాన్ని దాచిపెట్టారు
- చింతపండు చోరీ తర్వాత తాజాగా డాలర్ల స్కామ్ వెలుగులోకి
- ఆడిట్ తనిఖీల్లో లెక్కలు తేలకపోవడంతో దొంగతనం నిర్ధారణ
- రికవరీతో పాటు బాధ్యులను కఠినంగా శిక్షించాలని భక్తుల డిమాండ్





ఇది కద నిజం, యాదాద్రి:యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అవినీతి వ్యవహారాలు భక్తులను విస్మయానికి గురిచేస్తున్నాయి. భక్తుల విరాళాలు, ఇతర ఆదాయ మార్గాల ద్వారా వచ్చే నిధులకు కొంతమంది అధికారులు, సిబ్బంది గండికొడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో లడ్డూ ప్రసాదం తయారీలో వాడే చింతపండు చోరీ ఘటన మరువకముందే, తాజాగా ప్రచార శాఖలో విక్రయించే విలువైన బంగారు, వెండి డాలర్లు మాయమవ్వడం సంచలనం సృష్టిస్తోంది. సుమారు రూ. 10 లక్షల విలువైన ఈ డాలర్లు దాదాపు ఏడాది క్రితమే అదృశ్యమైనట్లు తెలుస్తుండగా, ఇటీవల జరిగిన ఆడిట్ అధికారుల తనిఖీల్లో ఈ అక్రమం అధికారికంగా బయటపడింది.

మిగతా 3 లో

## బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్..!

## ప్రచారంపై స్పందించిన సీపీ సజ్జనార్

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): బంగారంతో బీ కేర్‌ఫుల్.. తులం లక్షన్నర దాటడంతో చైన్ స్నాచింగ్‌లు, హత్యలు జరుగుతున్నాయి.. అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ గురువారం ఎక్స్ వేదికగా స్పందించారు. బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం అని స్పష్టం చేశారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధృవీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వర్డ్ చేయకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.







**సజ్జనార్ హెచ్చరిక..**

భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం.. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండని సూచించారు. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యత అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## పార్లమెంటులో 2026-27 'ఆర్థిక సర్వే'..

### 6.8 నుండి 7.2 శాతం వృద్ధి రేటు నమోదు



2 లో

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): భారత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28 రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య ఉండవచ్చని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. గురువారం లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 'ఆర్థిక సర్వే' ఈ వివరాలను వెల్లడించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన 7.4 శాతం కంటే ఇది స్వల్పంగా తక్కువైనప్పటికీ, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, సవాళ్ల మధ్య భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా రాణిస్తోందని ఈ సర్వే పేర్కొంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సెన్సేషన్

## మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు!




- సిట్ నోటీసులతో పెరిగిన ఉత్కంఠ
- కేసీఆర్ విచారణకు రంగంలోకి సిట్
- స్టేషన్ హాజరుకు మినహాయింపు ఇచ్చిన సిట్
- బీఆర్ఎస్ అగ్రనేతల విచారణతో కేసు మలుపు
- జైల్లో ఉన్న పోలీసు అధికారుల వాంగ్మూలాల కీలకత
- అక్రమ నిఘాపై కేంద్రబిందువుగా కేసీఆర్ పేరు
- రాజకీయ కక్ష సాధింపా..? న్యాయ ప్రక్రియా..?
- ఫోన్ ట్యాపింగ్ కేసుతో తెలంగాణలో రాజకీయ వేడి

**న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం)**

తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం నోటీసులు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా క్షేత్రస్థాయిలో ఆధారాలను సేకరించిన సిట్ అధికారులు.. నేరుగా కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించింది. ఈ మేరకు సిట్ అధికారులు హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయన పీఏకు నోటీసులు అందజేశారు.నేటి మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్లు పైబడిన దృష్ట్యా కేసీఆర్‌కు విచారణ సమయంలో స్టేషన్ హాజరు ప్రత్యేక మినహాయింపునిచ్చారు.

మిగతా 2 లో

## యాదగిరిగుట్ట ఆలయంలో సంచలనం.. విలువైన బంగారు, వెండి డాలర్లు మాయం


2 లో

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలసిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బంగారు, వెండి డాలర్ల మాయమమైన వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది.భక్తులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన బంగారం, వెండి డాలర్లు పెద్ద సంఖ్యలో గల్లంతవ్వడం ఆలయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## బీఆర్ఎస్ యాక్షన్‌కు నా రియాక్షన్ ఉంటది

### -ఎమ్మెల్యే దానం


2 లో

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జారీ చేసిన నోటీసులపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ మీడియాతో మాట్లాడుతూ.. స్పీకర్ కార్యాలయం నుంచి అందిన నోటీసులకు సంబంధించి తన తరపు న్యాయవాది ఇప్పటికే స్పందించారని తెలిపారు.

### జెప్టో, బ్లింకిట్ వల్ల కిరాణా షాపులు మూతపడుతున్నాయి.. రాజ్యసభలో వైసీపీ ఎంపీ


2 లో

### మేడారం జాతర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తుంది: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


2 లో

### కులగణన విషంలో బీజేపీ దేశ ప్రజలకు మోసం: కవిత


2 లో

### అశేష జనవాహిని మధ్య అజిత్ 'దాదా' అంతిమయాత్ర.. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు


2 లో

### భారీ కుట్ర భగ్నం.. 43 కిలోల హెరాయిన్, గన్, బులెట్లు, గ్రెనేడ్లు స్వాధీనం


2 లో

### లక్షకు రూ.3వేల వడ్డీ ఇస్తానని రూ.8కోట్లు కొట్టేశాడు..చివరికి ఇలా దొరికిపోయాడు


2 లో

### కుప్పకూలిన మరో విమానం... శాసనసభ్యునితో సహా 15 మంది మృతి


2 లో

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శుక్రవారం 30-01-2026

## యాదగిరిగుట్ట ఆలయంలో సంచలనం.. విలువైన బంగారు, వెండి డాలర్లు మాయం

మొదటి పేజీ తరువాయి

తాజాగా, ఆలయ రికార్డులను తాజాగా పరిశీలించిన ఆడిట్ అధికారుల తనిఖీల్లో ఈ అక్రమాలు వెలుగు చూశాయి. ముఖ్యంగా ఆలయానికి చెందిన ప్రచార శాఖలో నిల్వ ఉంచిన డాలర్ల లెక్కల్లో భారీ తేడాలు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. స్వామివారి ప్రతిమతో ఉన్న డాలర్ల విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. స్టాక్ రిజిస్టర్‌లోని లెక్కలకు, భౌతికంగా ఉన్న నాణేల సంఖ్యకు పొంతన లేకపోవడంతో సిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విచారణకు ఆదేశం..

ఈ ఘటనపై ఆలయ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించారు. ప్రచార శాఖలో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతారాహిత్యం వల్లే చోరీ జరిగిందని భావిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై లోతైన విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అయితే బంగారం, వెండి డాలర్ల కనిపించకపోవడంపై ఇప్పటి వరకు ఆలయం అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడం గమనార్హం.

## బీఆర్ఎస్ యాక్షన్‌కు నా రియాక్షన్ ఉంటది.. ఎమ్మెల్యే దానం సెన్సేషనల్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

. స్పీకర్‌కు వివరణ ఇస్తూ తన అడ్వకేట్ ఒక లేఖ రాశారని, అయితే ఆ లేఖలో ఏయే అంశాలను పొందుపరిచారనే విషయంపై తనకు పూర్తి అవగాహన లేదని క్లారిటీ ఇచ్చారు. తమ తరపున వివరణ పంపినప్పటికీ, స్పీకర్ కార్యాలయం నుంచి ఇప్పటి వరకు తమకు ఎలాంటి జవాబు రాలేదని తెలిపారు. విచారణ ప్రక్రియకు సంబంధించి తాము పంపిన వివరణపై స్పీకర్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నట్లుగా దానం పేర్కొన్నారు. విచారణ నిమిత్తం తనను వ్యక్తిగతంగా హాజరుకావాలని స్పీకర్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని అన్నారు. తనను వ్యక్తిగతంగా రమ్మని ఎవరూ చెప్పలేదు, ప్రస్తుతానికి లీగల్ టీమ్ ఈ వ్యవహారాన్ని చూసుకుందని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేయలేదని, వారి యాక్షన్‌కు తన రియాక్షన్ ఉంటుందని అన్నారు. తాను ఎన్నికలకు భయపడే వ్యక్తి కాదని దానం నాగేందర్ అన్నారు.

కాగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉన్న నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణను వేగవంతం చేశారు. ఈ క్రమంలో దానం నాగేందర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈనెల 30న జరిగే విచారణలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది.

## జెప్టో, బ్లింకిట్ వల్ల కిరాణా షాపులు మూతపడుతున్నాయి.. రాజ్యసభలో వైసీపీ ఎంపీ

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): ఈకామర్స్ ఫ్లాట్ ఫామ్‌లు బ్లింకిట్, జెప్టో లాంటి హైపర్ లోకల్ ఆన్ లైన్ డెలివరీ యాప్ ల వల్ల స్థానిక కిరాణ వ్యాపారులు నష్టపోతున్నారని వైసీపీ ఎంపీ గొల్లబాబు రావు రాజ్యసభలో వ్యాఖ్యానించారు. కిరాణా వ్యాపారులను కేంద్రం ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ డెలివరీ కారణంగా లక్షలాది కిరాణా దుకాణాలు మూతపడ్డాయని చెప్పారు. పది నిమిషాల్లోనే డెలివరీ, ఆఫర్ల పేరుతో ఆనైన్ యాప్ తో కిరాణా వ్యాపారులు పోటీ పడలేకపోతున్నారని చెప్పారు. గతేడాది కనీసం 2 లక్షల దుకాణాలు మూతపడ్డాయన్నారు.

అంతేకాకుండా స్థానికంగా వ్యాపారం ఘననీయంగా తగ్గిపోయిందని నివేదికలు చెబుతున్నాయన్నారు. ఇదిలా ఉంటే బ్లింకిట్, జెప్టోతో పాటు పలు ఆన్ లైన్ యాప్ లు ఇప్పటికే నగరాల్లో పదినిమిషాలలో కిరాణా వస్తువులు డెలివరీ చేస్తున్న సంగతి తెలిసిందే. కిరాణా వస్తులు మాత్రమే కాకుండా కూరగాయలు సైతం డెలివరీ చేస్తున్నాయి. దీంతో కిరాణా వ్యాపారులతో పాటు కూరగాయలు అమ్మే వాళ్లు సైతం వ్యాపారం లేక ఇబ్బందిపడుతున్నారు. త్వరలో గ్రామాలకు సైతం ఆన్ సేవలు విస్తరించే అవకాశం ఉండటంతో గ్రామాల్లోని వ్యాపారులు సైతం ఆందోళన చెందుతున్నారు.

## పార్లమెంటులో 2026-27 'ఆర్థిక సర్వే'.. 6.8 నుండి 7.2 శాతం వృద్ధి రేటు నమోదు




న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): భారత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28 రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య ఉండవచ్చని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. గురువారం లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 'ఆర్థిక సర్వే' ఈ వివరాలను వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన 7.4 శాతం కంటే ఇది స్వల్పంగా తక్కువైనప్పటికీ, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, సవాళ్ల మధ్య భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా రాణిస్తోందని ఈ సర్వే పేర్కొంది. "ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలి కానీ, నిరాశ చెందాల్సిన అవసరం లేదు" అని సర్వే డాక్యుమెంట్ భరోసా ఇచ్చింది.

గత కొన్నేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన విధానపరమైన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క మధ్యకాలిక వృద్ధి సామర్థ్యాన్ని 7 శాతానికి చేరువ చేశాయని ఈ సర్వే విశ్లేషించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసులో ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఈ అంచనాలను రూపొందించారు. రానున్న కాలంలో స్థిరమైన వృద్ధిని కొనసాగించడానికి మరిన్ని సంస్కరణలు అవసరమని, భారత మార్కెట్లు విదేశీ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని సర్వే స్పష్టం చేసింది.

## మేడారం జాతర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తుంది: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): మేడారం జాతర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం మహా జాతరలో పాల్గొన్న ఆయనకు సంప్రదాయ పద్ధతిలో అమ్మవార్లను దర్శించుకునే విధంగా అధికారులు, మంత్రి సీతక్క చర్యలు తీసుకున్నారు. సారలమ్మను దర్శించుకున్న తర్వాత మేడారంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈసారి జాతరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రామప్పకు మొట్టమొదటి యునెస్కో గుర్తింపు వచ్చేలా మోడీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ నూతన కట్టడాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున అభినందిస్తున్నామని, ఇక్కడ ట్రైబల్ యూనివర్సిటీ వస్తే గిరిజన యువత అభివృద్ధికి మరింత దోహద పడతుందన్నాదని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

మేడారంకు జాతీయ హోదా కల్పించాలని మంత్రుల వినతి

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రులకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ వినతి పత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

## మహానగరంలో దారుణం.. కలకలంగా మారిన 'ట్రిపుల్ మర్డర్'

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): బతుకుదెరువు కోసం వలస వచ్చిన కుటుంబాన్ని దుండగులు దారుణంగా హత్య చేసి గోనె సంచిలో పెట్టి వేరు వేరు ప్రాంతాల్లో విసిరేశారు. ఈ షాకింగ్ ఘటన తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో చోటుచేసుకుంది. అత్యంత పాశవికమైన 'ట్రిపుల్ మర్డర్' బుధవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. ఉపాధి కోసం బీహార్ నుంచి వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని వారి సన్నిహితులే దారుణంగా హతమార్చారు. ఈ ఘటనలో గౌరవ్ కుమార్ (24) అనే యువకుడి మృతదేహం సోమవారం ఉదయం అడయార్‌లోని ఒక బైక్ షోరూమ్ సమీపంలో గోనె సంచిలో కుక్కిన స్థితిలో లభ్యమైంది. తల, ముఖంపై తీవ్రమైన గాయాలతో ఉన్న గౌరవ్‌ను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా, అతని భార్య మినుకుమారి, రెండేళ్ల కుమారుడు బీర్మణి కుమార్ కూడా అదృశ్యమైనట్లు గుర్తించారు.

హత్యకు గురైన వారి కోసం గాలించిన పోలీసులకు బుధవారం మధ్య కైలాష్ సమీపంలోని కూవం నది (బకింగ్‌హామ్ కెనాల్) పొదల్లో రెండేళ్ల పసివాడి మృతదేహం లభించింది. నిందితులు చిన్నారిని కూడా కనికరం లేకుండా చంపి నదిలో పడేశారు. ఈ అమానుషానికి పాల్పడినట్లు అనుమానిస్తున్న బీహార్‌కే చెందిన సికందర్ (33), నరేందర్ కుమార్ (45) సహా ఐదుగురు వలస కార్మికులను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మద్యం మత్తులో జరిగిన గొడవ కారణంగానే ఇనుప రాడ్లతో దాడి చేసి ఈ ముగ్గురిని చంపినట్టు సమాచారం. ప్రస్తుతం గౌరవ్ భార్య మృతదేహం కోసం పెరుంగుడి డంప్‌యార్డ్, నది పరివాహక ప్రాంతాల్లో పోలీసులు గాలిస్తున్నారు.

## కులగణన విషంలో బీజేపీ దేశ ప్రజలకు మోసం: కవిత

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): కులగణన విషయంలో కేంద్రంలోని బీజేపీ దేశ ప్రజలను మోసం చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. త్వరలో జరగబోయే సెన్సస్ డాక్యుమెంట్‌లో గతంలో ఉన్న మాదిరిగానే ఎస్సీ, ఎస్టీ కేటగిరి పెట్టి ఓబీసీ, ఇతర కులాలను ఇతరులు అని పేర్కొంటున్నారని విమర్శించారు. దీని వల్ల కులం దాని కింద ఉండే ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. ఇవాళ హైదరాబాద్‌లో జాతీయ జన గణనలో కులగణన పై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. భారతదేశంలో కుల వ్యవస్థ ఎంత కన్ఫ్యూజన్ గా ఉంటుందో మనందరికి తెలుసని ఓ కమ్యూనిటీ ఒక రాష్ట్రంలో ఒక కేటగిరిలో ఉంటే మరో రాష్ట్రంలో ఇంకో కేటగిరిలో ఉంటోందన్నారు. అలాంటిది ఇక 56 శాతం ఉన్న ఓబీసీ కమ్యూనిటీ విషయంలో ఎంత కన్ఫ్యూజన్ ఉంటుందో ఆలోచించాలని ప్రశ్నించారు.

కులంతో క్లారిటీ రాదు:

బీజేపీ అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణాల్లోని పేదలకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని వీళ్లు ఏ కేటగిరిలోకి వస్తారో అనేది ఈ కులం అనే కాలమ్ తో క్లారిటీ రాదన్నారు. బీజేపీ తెచ్చిన సెన్సస్ డాక్యుమెంట్ చాలా గందరగోళంగా ఉందని ఇదంతో ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని తెలంగాణలోనూ చర్చ జరిగి మన రాష్ట్ర అభిప్రాయాలను కేంద్రానికి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇవాళ ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

కేంద్రానికి డేటా పంపుతాం:

తెలంగాణలో ఉన్న కులాలు వాటి కింద ఉన్న ఉపకులాల డేటాను తెలంగాణ జాగృతి తరపున సేకరించి కేంద్రానికి పంపబోతున్నామని వెల్లడించారు. ఇందుకు అందరి మద్దతు కావాలని కోరారు. నిజానికి ఈ పని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలి కానీ అలా చేయడం లేదన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని కానీ సెన్సస్ డాక్యుమెంట్ మీద బీఆర్ఎస్, కాంగ్రెస్, ఏమీ మాట్లాడటం లేదన్నారు. ఈ పార్టీలన్నీ ఈ విషయంలో తమ వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## అశేష జనవాహిని మధ్య అజిత్ 'దాదా' అంతిమయాత్ర.. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): బారామతి విమాన ప్రమాదంలో మహారాష్ట్ర రాజకీయ ధ్రువతార, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గురువారం ఆయన అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో పూర్తి అధికారిక లాంఛనాలతో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఉదయం అశేష జనవాహిని మధ్య ఆయన అంతిమయాత్ర సాగింది. పూలతో అలంకరించిన ప్రత్యేక రథంపై 'అజిత్ దాదా అమర్ రహే' అనే నినాదాల మధ్య బారామతి పురవీధుల్లో ఆయన భౌతికకాయాన్ని ఊరేగించారు. తమ ప్రియతమ నేతను చివరిసారిగా చూసుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తల కన్నీటి వీడ్కోలు తో బారామతి నగరం శోకసంద్రమైంది.

తరలివచ్చిన రాజకీయ దిగ్గజాలు..

ఈ అంత్యక్రియలకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే సహా పలువురు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. అజిత్ పవార్ చిన్నాన్న, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాకరే, సుప్రియా సూలే, ఇతర కుటుంబ సభ్యులు అత్యంత భావోద్వేగంతో ఆయనకు తుది వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర అభివృద్ధిలో అజిత్ పవార్ పోషించిన పాత్ర అద్వితీయమని, ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని నేతలు కొనియాడారు. అంతిమ సంస్కారాల సమయంలో త్రివర్ణ పతాకాన్ని అజిత్ పవార్ కుమారుడు జయ్ పవార్‌కు అధికారులు అందజేశారు. ఆయనకు భార్య సునేత్ర పవార్, కుమారులు జయ్, పార్థ్ ఉన్నారు.

## యూజీసీ కొత్త నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే




న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) జారీ చేసిన కొత్త నిబంధనలపై దేశవ్యాప్తంగా వివాదం రేగిన వేళ సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. యూజీసీ తీసుకువచ్చిన 2026 కొత్త నిబంధనలపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ మార్గదర్శకాలు అస్పష్టంగా ఉన్నాయని వీటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రం, యూజీసీకి ధర్మాసనం నోటీసులు జారీ చేస్తూ 2012 నిబంధనలే కొనసాగించాలని ఆదేశించింది. కులవివక్ష లేని సమాజం కోసం మనం ఏం సాధించాం ఈ విషయంలో మనం మళ్లీ సమాజాన్ని వెనక్కి తీసుకెళ్తున్నామా అని ప్రశ్నించింది.

ఏమిటీ వివాదం?:

ప్రతి ఉన్నత విద్యా సంస్థలోనూ సమానత్వ (ఈక్విటీ) కమిటీల ఏర్పాటును యూజీసీ ఇటీవల తప్పని సరి చేస్తూ ప్రస్తుతం ఉన్న 2012 నిబంధనల స్థానంలో కొత్త నిబంధనలను ఈ నెల 13న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రెగ్యులేషన్స్ 2026 పేరుతో విడుదల చేసింది. అయితే సమానత్వ కమిటీల్లో ఓబీసీలు, వికలాంగులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళలు ప్రతినిధులుగా ఉంటారు. ఈ సెల్ కోర్టులాగా పనిచేస్తుంది. విద్యార్థుల్లో ఎవరైనా తమకు వివక్ష ఎదురైందని భావిస్తే వారు ఈక్విటీ సెల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అయితే ఈ కమిటీలో జనరల్ కేటగిరీకి చెందిన సభ్యులు ఎవరూ లేరు. కమిటీలో జనరల్ కేటగిరీ ప్రాతినిధ్యం గురించి ప్రస్తావించలేదు.

జనరల్ కేటగిరి ఆందోళన:

ఈ కొత్త నియమం అన్యాయానికి దారితీస్తుందని, వారిపై తప్పుడు ఫిర్యాదులు దాఖలు అవుతాయని జనరల్ కేటగిరీ భయపడుతోంది. ఈ క్రమంలోనే యూజీసీ నిబంధనలను సవాల్ చేస్తూ ఓ న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కుల ఆధారిత వివక్ష కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకంగా మాత్రమే జరుగుతుందన్న భావన ఆధారంగా ఈ ఉత్తర్వులను యూజీసీ రూపొందించిందని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కొత్త నిబంధనలపై స్టే విధించింది.

## భారీ కుట్ర భగ్నం.. 43 కిలోల హెరాయిన్, గన్, బులెట్లు, గ్రెనేడ్లు స్వాధీనం

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): పంజాబ్ సరిహద్దుల్లో పోలీసులు భారీ కుట్రను భగ్నం చేశారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా ఆట కట్టించారు. విలేజ్ డిఫెన్స్ కమిటీ అందించిన సమాచారంతో అమృత్‌సర్ రూరల్ పోలీసులు మెరుపు దాడి చేశారు. దీంతో భారీ ఎత్తున హెరాయిన్, మారణాయుధాలు పట్టుబడ్డాయి. ఈ విషయాన్ని పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో పోలీసులు 42.983 కిలోల హెరాయిన్, 4 హ్యాండ్ గ్రెనేడ్లు, ఒక స్టార్ మార్క్ పిస్టల్, 46 లైవ్ బులెట్లు, నిందితులు వదిలి వెళ్లిన ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. విలేజ్ డిఫెన్స్ కమిటీ అప్రమత్తత వల్లే ఈ భారీ స్మగ్లింగ్‌ను అడ్డుకోవడం సాధ్యమైందని పోలీసులు ప్రశంసించారు.

అలాగే ఈ ఘటనకు సంబంధించి అమృత్‌సర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ డ్రగ్స్, ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి? దీని వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్ ఏమిటి? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. దేశ భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి కుట్రల వెనుక ఉన్న అసలు సూత్రధారులను త్వరలోనే పట్టుకుంటామని డీజీపీ స్పష్టం చేశారు.

## లక్షకు రూ.3వేల వడ్డీ ఇస్తానని రూ.8కోట్లు కొట్టేశాడు..చివరికి ఇలా దొరికిపోయాడు

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): లక్షకు రూ.3వేలు వడ్డీ ఇస్తానని మాయమాటలు చెప్పి ఓ కేటుగాడు ప్రజల నుండి రూ.8 కోట్లు వసూలు చేసి పరార్ అయ్యాడు. ఈ ఘటన ఏపీలోని అనంతపురం జిల్లా తాడిపత్రిలో చోటు చేసుకుంది. కడపకు చెందిన ఆరిఫ్ అనే వ్యక్తి తాడిపత్రిలో ఉంటూ బంగారం వ్యాపారిని అని స్థానికులను నమ్మించాడు. లక్ష రూపాయలు ఇస్తే ప్రతి నెల రూ.3వేలు వడ్డీ ఇస్తానని ప్రజలను నమ్మించాడు. కొన్ని రోజుల వరకు వడ్డీ కూడా చెల్లించాడు. అలా ఒక్కొక్కరి నుండి లక్ష నుండి యాభై లక్షల వరకు వసూలు చేశాడు.

డబ్బుతో పాటు కొంతమంది దగ్గర బంగారం కూడా తీసుకుని వడ్డీ ఇస్తానని చెప్పాడు. అలా తీసుకున్న బంగారాన్ని బ్యాంకులో పెట్టి డబ్బులు తీసుకున్నాడు. ఇలా మొత్తంగా ప్రజల నుండి రూ.8 కోట్లు కొట్టేసి పరార్ అయ్యాడు. నాలుగు రోజుల క్రితం బాధితులు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకుని కడప జిల్లాలోని కొండాపురం రైల్వే ట్రాక్ పరిసరాల్లో నిందితుడు ఉన్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ కేసు పై విచారణ జరుగుతోంది.

## కుప్పకూలిన మరో విమానం... శాసనసభ్యునితో సహా 15 మంది మృతి

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): విమాన ప్రమాదాలు వెంటాడుతున్నాయి. బుధవారం మహారాష్ట్రలో ల్యాండింగ్ సమయంలో ప్రయివేట్ జెట్ కూలిపోయి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందిన సంగతి మరవకముందే.. అలాటిందే మరో ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ విమాన ప్రమాదం కొలంబియాలో జరిగింది. టేకాఫ్ అయిన విమానం కొద్ది నిముషాల్లోనే కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న ఆ దేశ శాసనసభ్యుడు డియోజీనెస్ క్వింటరోతో సహా 15 మంది దుర్మరణం పాలయ్యారు. ఇందులో ఇద్దరు విమాన సిబ్బంది కూడా ఉన్నారు. కుకుటలోని ఎయిర్పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన 9 నిముషాల్లోనే కాంటాక్ట్స్ కట్ అయ్యి ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. వెనిజులా సరిహద్దులలోని ఓ మారుమూల ప్రాంతంలో ఈ విమానం కూలిపోయిందని, రెస్క్యూ టీమ్ చేరుకునేలోపే అంతా కాలి బూడిదయ్యారని పేర్కొన్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సెన్సేషన్ మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు!

మొదటి పేజీ తరువాయి




జూబ్లీహిల్స్ స్టేషన్‌కు రావొచ్చు లేదంటే.. హైదరాబాద్‌లోని మరో ప్రాంతాన్ని సూచించవచ్చునని నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలను సిట్ విచారించింది. మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్ రావులను ఇప్పటికే సిట్ అధికారులు ప్రశ్నించారు. వీరి నుంచి సేకరించిన వివరాలు, అలాగే ప్రస్తుతం జైలులో ఉన్న పోలీసు అధికారుల వాంగ్మూలాల ఆధారంగా కేసీఆర్‌ను విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిఘా పరికరాల వినియోగం, రాజకీయ నేతల ఫోన్ల నిఘాపై ప్రధానంగా ఈ విచారణ సాగనున్నట్లు తెలిసింది.

మరోవైపు, ఈ చర్యను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే.. కోర్టు ఆదేశాలు, సిట్ విచారణలో వెలుగు చూసిన వాస్తవాల ప్రకారమే తాము ముందుకు వెళు తున్నామని దర్యాప్తు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. రేపటి విచారణలో కేసీఆర్ ఎలాంటి సమాధానాలు ఇస్తారు? సిట్ తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది

అసలేంటీ ఫోన్ ట్యాపింగ్ కేసు ..?...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, పౌరుల ఫోన్లను నిబంధనలకు విరుద్ధంగా పర్యవేక్షించారనే ఆరోపణలపై ఈ కేసు సాగుతోంది. ఇంటెలిజెన్స్ విభాగంలోని ఎస్ఐబీ టీం ద్వారా రాజకీయ ప్రయోజనాల కోసం, ఎన్నికల సమయంలో నిధుల తరలింపును గమనించేందుకు సుమారు 1200 మందికి పైగా అక్రమ నిఘా ఉంచినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సాక్ష్యాధారాలను రూపుమాపేందుకు హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే డీఎస్పీ ప్రణీత్ రావుతో పాటు పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను సిట్ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ విచారణ మాజీ సీఎం కేసీఆర్ సహా కీలక రాజకీయ నేతల చుట్టూ తిరుగుతోంది.

## చంద్రబాబు, పవన్‌పై రోజా ఫైర్.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్

న్యూస్ డెస్క్, 29 జనవరి (ఇది కద నిజం): సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ పై కోర్టుకు సీబీఐ రిపోర్టు ఇచ్చిన నేపథ్యంలో ఆమె స్పందించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ దుష్ప్రచారం చేసిందని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో జంతువుల అవశేషాలు లేవని కోర్టుకు సీబీఐ నివేదిక ఇచ్చిందని, అయినా జగన్ పై దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని ఆమె మండిపడ్డారు. దేవుడిని అడ్డంపెట్టుకుని జగన్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీలను కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేషాలు మార్చుతున్నారని విమర్శించారు. కల్తీ వివాదం బయటకు వచ్చిన సమయంలో పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేశారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఏ దిక్ష చేస్తారని రోజా ప్రశ్నించారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కొవ్వు కలవకపోయినా భక్తుల మనోభావాలు దెబ్బతిశారని, ఇందుకుగాను ప్రజలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని ఆర్కే రోజా డిమాండ్ చేశారు.

# దిగివచ్చిన 'శక్తి' కంపెనీ.. కొత్త యంత్రాల పంపిణీ!


- "ఎమ్మెల్యే కాలే యాదయ్య చొరవతో రైతులకు న్యాయం!
- రోటవేటర్లు విరిగిపోయిన 24 గంటల్లోనే సమస్య ఎమ్మెల్యే దృష్టికి




ఇది కద నిజం,నవాబుపేట: నవాబుపేట మండల కేంద్రంలో రైతులకు పంపిణీ చేసిన సబ్సిడీ రోటవేటర్ల వ్యవహారం సుఖాంతమైంది. ఈ నెల 23న ఎమ్మెల్యే కాలే యాదయ్య, మండల వ్యవసాయ అధికారి (ఏవో) చేతుల మీదుగా 'శక్తి' కంపెనీకి చెందిన రోటవేటర్లను రైతులకు పంపిణీ చేశారు. అయితే, పంపిణీ చేసిన కేవలం 24 గంటల వ్యవధిలోనే అవి విరిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నాణ్యత లేని యంత్రాల వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య వెంటనే స్పందించారు. రైతులకు జరుగుతున్న నష్టాన్ని గమనించి, శక్తి కంపెనీ యాజమాన్యంతో స్వయంగా మాట్లాడారు. యంత్రాల నాణ్యత లోపంపై వారికి పూర్తి వివరాలను వివరించి, రైతులకు తక్షణమే న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే చొరవతో దిగివచ్చిన కంపెనీ యాజమాన్యం, విరిగిపోయిన రోటవేటర్ల స్థానంలో కొత్తవి పంపేందుకు అంగీకరించింది. తాజాగా, నవాబుపేట ఏవో సమక్షంలో విరిగిపోయిన రోటవేటర్ల స్థానంలో కొత్త యంత్రాలను రైతులకు అందజేశారు. తమ సమస్యపై తక్షణమే స్పందించి కంపెనీతో మాట్లాడి కొత్త రోటవేటర్లు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు, అలాగే కొత్త యంత్రాలను అందించిన శక్తి కంపెనీ యాజమాన్యానికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయానికి సహకరించండి

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ మరియు సిపిఐ ఉమ్మడి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్టలోని 12 వార్డులు మరియు ఆలేరులోని 12 వార్డుల్లో కాంగ్రెస్ – సీపీఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం ద్వారానే పట్టణాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా ప్రతినిధులుగా తమ అభ్యర్థులను ఎన్నుకుంటే నిధుల మంజూరులోనూ, మౌలిక వసతుల కల్పనలోనూ వేగంగా ముందుకు వెళ్లవచ్చని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి పట్టం కట్టేలా ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరియు సీపీఐ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడల్ గా నిలిచేలా ఈద్గా, కబరాస్తా న్లు



ఇది కద నిజం, సికింద్రాబాద్ : సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఈద్గా, కబరాస్తాన్ లను వివిధ సదుపాయాలతో అభివృద్ధి చేశామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగూడా కబరాస్తాన్ ను పద్మారావు గౌడ్ గురువారం సందర్శించి, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్షించారు. కార్పొరేటర్ సామాల హేమ, జీ. హెచ్. ఏం. సీ. ఇంజనీరింగ్ అధికారులు మాధవి, వేణు, శ్రీనివాస్, మైనారిటీ నేతలు జహాంగీర్ భాయి, ఘౌస్, కాలీమ్ చిచ్చ , మున్నా భాయి, సమన్వయకర్త రాజా సుందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఏటా వివిధ పర్వ దినాల సందర్భాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించేందుకు పెద్ద సంఖ్యలో పౌరులు తరలి రానున్నశీదున తగిన ఏర్పాట్లు, సదుపాయాలను కల్పించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు


# కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం సరికాదు



ఇది కద నిజం, సికింద్రాబాద్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే సీ ఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం సరికాదని కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం శోచనీయమని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సీతాఫలమండీ లో మీడియా తో మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలనను సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు నోటీసులు జారీ చేస్తోందని విమర్శించారు. ప్రజలకు అందించిన హామీలను పాలకులు విస్మరించారని, ప్రజాగ్రహం నుంచి దృష్టిని మళ్లించేందుకు కొత్త వ్యూహాలు వెతుకుతున్నారని ఆరోపించారు. గతంలో తాము పాలనలో ఉన్నామని, కుట్ర పూరితంగా, కక్షలు సాదించేలా రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు. మళ్ళీ తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రలు చేసినా, కక్ష పూరితంగా వ్యవహరించినా ధైర్యంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు.

# 50 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలో చేసి చూపించాం

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



ఇది కద నిజం, సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఎనిమిది మున్సిపల్ వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని, తమ పార్టీ కి చెందిన కార్పొరేటర్లు కూడా అభివృద్ధి పనుల్లో పోటీ పడుతున్నారని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండీ మున్సిపల్ డివిజన్ పరిధిలో గురువారం పద్మారావు గౌడ్ విస్తృతంగా పర్యటించారు. రు.97 లక్షల ఖర్చుతో వివిధ బస్తీలు, కాలనీల్లో సీ. సీ. రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ ను సమస్యల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. 50 సంవత్సరాలలో చేపట్టని పనులను గత పదేళ్ళలో పూర్తి చేశామని తెలిపారు. కార్పొరేటర్ సామాల హేమ, అధికారులు సువర్ణ లత, మాధవి, విద్యా సాగర్, వేణు, కుశల్ , శ్రీకాంత్, యువ నేత రామేశ్వర గౌడ్, సమన్వయకర్త రాజా సుందర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. బ్యాంక్ కాలనీ, సీతారామ నగర్, మేడి బావి, రామాలయం, బీడల బస్తీ, టీ. ఆర్. టీ. క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పాద యాత్ర నిర్వహించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి

- బీజేపీ శ్రేణులకు కృష్ణ యాదవ్ పిలుపు



ఇది కద నిజం: బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ మరియు మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్ నేతృత్వంలో నేడు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ఈ సందర్భంగా ఆయన యెల్లంపల్లి, అలియాబాద్ మరియు ముదుచింతపల్లి మునిసిపాలిటీల్లో నిర్వహించిన నామినేషన్ల ర్యాలీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఎన్నికల సమరంలో, అభ్యర్థులకు మద్దతుగా కృష్ణ యాదవ్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.ముదుచింతపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు కీలక నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఓటర్లతో ఎలా సంభాషించాలి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలపై బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో బీజేపీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పెచ్చుమీరిన అవినీతిని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బలమైన నాయకత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు.

# బీజేపీలో చేరికలు



ఇది కద నిజం:ఈరోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి పట్టణం కు చెందిన నాయకులు ముకుంద నాగేశ్వర్ ఈరోజు బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు , బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి , బిజెపి రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప , బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి , రాఘవేందర్ గౌడ్ , పెంటయ్య గుప్తా , హరికృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# యాదాద్రిలో బరితెగించిన అవినీతి.. లక్ష్మీనరసింహుడి సొత్తుకే కేటుగాళ్ల కన్నం!




మొదటి పేజీ తరువాయి

స్వామివారి ప్రతిమతో కూడిన ఈ డాలర్ల విక్రయం గత 20 ఏళ్లుగా కొనసాగుతుండగా, మధ్యలో కొంతకాలం నిలిపివేశారు. అయితే గత కేసీఆర్ ప్రభుత్వం వీటిని పునఃప్రారంభించినప్పటి నుంచి, దేవస్థాన ఈఓ పర్యవేక్షణలో ఏఈఓ ఆధీనంలో ఉండే ప్రచార శాఖ వీటి బాధ్యతలను చూస్తోంది. ఆలయానికి వచ్చే బంగారం, వెండిని మింట్ కంపౌండ్ ద్వారా డాలర్లుగా మార్పించి భద్రపరుస్తారు. కానీ, తాజాగా జరిగిన తనిఖీల్లో లెక్కలు తేలకపోవడంతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనపై దేవస్థాన డీఈఓ దోర్బల భాస్కర్ స్పందిస్తూ, బాధ్యుల నుంచి సదరు మొత్తాన్ని రికవరీ చేస్తామని మరియు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# వార్డు ప్రజల ఆశీర్వాదం.. గెలుపే లక్ష్యం.

## 11వ వార్డు కౌన్సిలర్ పోటిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏజాజ్ భాయ్.




ఇది కద నిజం, పరిగి: 11వ వార్డు ప్రజల ఆశీర్వాదం... గెలుపే లక్ష్యం అనే నినాదంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటెందుకు నాయకులు సిద్ధం అయ్యారు.

ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో పరిగి పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ వేసిన ఆయన 11వ వార్డు ప్రజల కోరిక మేరకు నామినేషన్ వేయడమె కాదు పోటిలో ఉండి గెలుస్తానని అన్నారు.వార్డు ప్రజల ఆశీర్వాదం వల్ల సమస్యలపై పోరాటం చేస్తానంటూ భరోసా కల్పిస్తున్నారు కౌన్సిలర్ గా పోటి చేయనున్న ఏజాజ్ భాయ్...11వ వార్డు కౌన్సిలర్ గా పోటీలో ఉన్నారు

తనకు కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరు సహకరించి,గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూన్నారు నామినేషన్ వేసిన తమ నాయకుడుకి వార్డ్ సభ్యులు కార్యకర్తలు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నసీర్ భాయ్, యువనాయకులు అనిల్, నాగరాజు పాల్గొన్నారు




# 'జన నాయగన్'లో

## మత గొడవలు రేపే సీన్లు : హైకోర్టు



జన నాయగన్' సినిమాపై మద్రాసు హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుకు సంబంధించిన తీర్పు కాపీ బయటకి వచ్చింది. అందులో ఈ సినిమాలో దేశంలో మత గొడవలు సృష్టించే సీన్లు ఉన్నాయని కోర్టు పేర్కొంది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. సెన్సార్ బోర్డు ఛైర్మన్ అధికారాలు, బోర్డు వాదనలు పూర్తిగా వినకుండా సింగిల్ జడ్జి తీర్పు ఇవ్వడం సరికాదని పేర్కొంది. అలాగే సినిమాకు యూ/ఏ 16+ సర్టిఫికెట్ ఇవ్వాలన్న నిర్ణయానికి సంబంధించిన ఆధారాలను సినిమా నిర్మాణ సంస్థ కోర్టులో సమర్పించలేదని అభిప్రాయపడింది. సెన్సార్ బోర్డు సమీక్ష కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే చిత్రాన్ని రివైజింగ్ కమిటీకి పంపాలని నిర్ణయించామని కోర్టు పేర్కొంది.

## ఫ్యాన్స్‌కు అదిరిపోయే

# గుడ్ న్యూస్ చెప్పిన అర్జిత్..!



కోట్ల మందిని తన పాటలతో మాయ చేసే బాలీవుడ్ సింగర్ అర్జిత్ సింగ్.. తాజాగా పాటలు పాడటం ఆపేస్తున్నానని ప్రకటించి అందరికి షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. సినిమా ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలుగుతున్న సమయంలో ఆయన ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సంగీత ప్రపంచంలో పెద్ద చర్చకు దారితీసింది. అయితే, ఈ వార్త విన్న ఆయన అభిమానులు అస్సలు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆయన పాటలకు దూరం కావడం లేదు, కేవలం సినిమా ఇండస్ట్రీకి మాత్రమే దూరమవుతున్నారు.

సినిమా పాటలకు గుడ్ బై చెప్పినా, సొంతంగా పాటలు పాడటం మాత్రం ఆపనని అర్జిత్ క్లారిటీ ఇచ్చారు అర్జిత్. అంటే సినిమాల్లో ఉండే కండిషన్లు, ఒత్తిడి లేకుండా తన మనసుకి నచ్చినట్లు 'ఇండిపెండెంట్ మ్యూజిక్' చేస్తానని.. ఒక కళాకారుడిగా తనకు నచ్చిన క్వాలిటీ మ్యూజిక్‌ను తన సొంత ఆల్బమ్స్ ద్వారా ప్రేక్షకులకు అందించడమే తన అసలు లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అర్జిత్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో ఆయన నుంచి ఇంకా మంచి పాటలు వస్తాయని ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు. మొత్తానికి అరిజిత్ నుంచి రాబోయే మొదటి సొంత పాట కోసం మ్యూజిక్ లవర్స్ అంతా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# బాలీవుడ్‌లోకి 'కన్నప్ప' బ్యూటీ

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన యువ కథానాయిక ప్రీతి ముకుందన్, తన మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ చిత్రంలో 'నెమలి' అనే పాత్రలో ఆమె నటనకు, అందానికి మంచి మార్కులు పడ్డాయి. అయితే, ఇప్పుడు ఈ భామ టాలీవుడ్ నుంచి నేరుగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. హిందీ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోగా ఉన్న కార్తీక్ ఆర్యన్ సరసన ప్రీతికి బంపర్ ఆఫర్ దక్కినట్లు సమాచారం.

ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్ చేతిలో కబీర్ ఖాన్ దర్శకత్వంలో ఒక సినిమాతో పాటు,'నాగ్జిల్లా' అనే మరో భారీ ప్రాజెక్ట్ ఉంది. ఈ రెండింటిలో ఏదో ఒక చిత్రంలో ప్రీతిని హీరోయిన్‌గా ఎంపిక చేసేందుకు చిత్రబృందం చర్చలు జరుపుతోందట. ఇప్పటికే స్క్రీన్ టెస్ట్ అలాగే చర్చలు కూడా ముగిశాయని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. మొదటి సినిమాతోనే మెప్పించిన ఈ మలయాళ కుట్టి,బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ వంటి స్టార్ హీరోతో ఛాన్స్ కొట్టేస్తే మాత్రం ఆమె కెరీర్ మలుపు తిరిగినట్లే. మరి ఈ క్రేజీ కాంబినేషన్ నిజమవుతుందో లేదో చూడాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# అతనికి చాలా మందితో అఫైర్లు ఉన్నాయి

## బ్రేకప్ రూమర్స్‌పై క్లారిటీ ఇచ్చిన హీరోయిన్



సినీ ఇండస్ట్రీలోని హీరోయిన్లు ప్రేమలో ఉన్న సరే బయటికి చెప్పరు. ఎప్పుడైనా ఇంటర్వ్యూలలో మీరు ప్రేమలో ఉన్నారా? నీకు ఎలాంటి అబ్బాయి కావాలి? అనే ప్రశ్నలు ఎదురైనప్పుడు కూడా సైలెంట్ గా సమాధానాలు చెప్తున్నారు తప్ప రిలేషన్షిప్ గురించి ఎక్కడ ఓపెన్ అవడం లేదు. తెలుగు ఇండస్ట్రీలో విజయ్ దేవరకొండ రష్మిక మందన్న ఎప్పటినుంచో రిలేషన్ లో ఉన్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటివరకు వారిద్దరి నుంచి ఎటువంటి రెస్పాన్స్ అయితే రాలేదు. త్వరలో వీళ్ళిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారు అంటూ వార్తలు వినిపిస్తున్న సరే మౌనంగానే ఉన్నారు. తమిళ హీరోయిన్ ప్రియా భవాని శంకర్ మాత్రం తన రిలేషన్షిప్ ని బయట పెట్టేసింది.. అలాగే బ్రేకప్ చెప్పడానికి గల కారణాలను కూడా ఓ ఇంటర్వ్యూలో వివరించింది. తన బాయ్ ఫ్రెండ్ కి తనకి ఎందుకు గొడవలు వచ్చాయో అన్నది ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం..

బాయ్ ఫ్రెండ్ తో పదేళ్ల రిలేషన్ బ్రేక్..

తమిళ స్టార్ హీరోయిన్ ప్రియా భవాని శంకర్ గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు.. తమిళ ఇండస్ట్రీలో పలు సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన ప్రియుడితో ఉన్న పదేళ్ల రిలేషన్ షిప్ ను బయటపెట్టింది. ప్రియుడి గురించి చెబుతున్న ఓ వీడియో వైరల్ అవుతోంది.. అందులో ఆమె ఏం చెప్పిందంటే.. కాలేజీ మేట్ రాజ్ వేల్‌తో రిలేషన్ షిప్ లో ఉన్న విషయాన్ని చెప్పేసింది. నాకు మొదటి, చివరి బాయ్‌ఫ్రెండ్ అతడు, ఎంతో బాధతో ఈ విషయాన్ని చెబుతున్నా.. నాతో అతను రిలేషన్ మొదలు పెట్టకు ముందు ఎంతో మంది అమ్మాయిలతో రిలేషన్ లో ఉన్నాడు.. మీకు మీ బాయ్ ఫ్రెండ్ లో ఏదైనా నచ్చకుండా ఉంటే ఆ రిలేషన్ ని బ్రేక్ చేసుకోవడమే మంచిది అని ఆమె నిర్మొహమాటంగా చెప్పేసింది.ఒకవేళ టాక్సిక్ రిలేషన్‌షిప్ అనిపిస్తే వెంటనే బ్రేకప్ చెప్పేసి బంధం నుంచి బయటికి రావడమే బెస్ట్ అని చెప్పింది.



# రజనీకాంత్- కమల్ హాసన్ మల్టీస్టారర్

## దర్శకుడు ఎవరంటే




తమిళ చిత్ర పరిశ్రమలో మరోక సంచలనానికి సర్వం సిద్ధం అవుతోంది. ఇండియాస్ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ సినిమాను తెరెకెక్కించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కోలీవుడ్ సూపర్‌స్టార్స్ అయిన రజనీకాంత్ కమల్ హాసన్ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతుంది. ఈ బిగ్గెస్ట్ పాన్ ఇండియా సినిమాకు యంగ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించబోతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా కోసం ఓ కథ రెడీ ఇద్దరి సూపర్ స్టార్స్ కు వినిపించగా అందుకు వారిరిరువురు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు కోలీవుడ్ మిడియాలో వార్తలు వస్తున్నాయి.

ఇందుకు సంబంధించి ఫిబ్రవరి మొదటి లేదా రెండవ వారంలో ప్రొమో ద్వారా అనౌన్స్ చేసేందుకు రెడీ అవుతున్నారు. అందుకోసం రజనీ – కమల్ తో రెండు రోజులు షూట్ ప్లాన్ చేసాడు నెల్సన్. రజనీకాంత్, కమల్ హాసన్ ఇద్దరు 20 ఏళ్ల తర్వాత కలిసి నటించబోతున్నారన్న న్యూస్ ఫ్యాన్స్ కు ఫుల్ జోష్ ఇస్తోంది. కోలీవుడ్ మ్యూజిక్ సెన్సషన్ అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇండియాస్ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ గా తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి ప్రసిద్ధ సినీ ఫోటోగ్రాఫర్ రాజీవ్ మెనన్ డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ వర్క్ చేయనున్నారు. రజనీ ప్రస్తుతం నెల్సన్ డైరెక్షన్ లో జైలర్ 2 లో నటిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా ఫినిష్ అవగానే రజనీ –కమల్ సినిమా కు సంబంధించి పనులు స్టార్ట్ చేయబోతున్నాడు నెల్సన్. రాజ్ కమల్ ఫిల్మ్స్ రజిని కమల్ సినిమాని నిర్మించే అవకాశం ఉంది.